క్లుప్తంగా

తాబేళ్ల సంరక్షణకు కృషి



సముద్రంలోకి తాబేళ్ల పిల్లలను విడిచిపెడుతున్న అటవీ అధికారులు

రణస్థలం: సముద్ర తాబేళ్ల సంరక్షణకు ప్రభుత్వ ప్రాధాన్యమిస్తోందని అటవీ శాఖ రణస్థలం సెక్షన్ ఆధికారి టి.శ్రీనివాసరావు అన్నారు. అటవీశాఖ, ట్రీ ఫౌండేషన్ సహకారంతో కొచ్చెర్ల పంచాయతీ కొత్తముక్కాం సముద్రతీరంలో 136 తాబేలు పిల్లలను స్థానిక మత్స్యకార నాయకులు సమక్షంలో గురువారం విడిచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాబేళ్ల గుడ్లు పొదిగి పిల్లయ్యేంత వరకు వాటి యోగక్షేమాలు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చుక్క రమణ, అటవీశాఖ గార్డు బాషా, తాబేలు కేంద్రం సంరక్షకులు కొమర సన్యాసిరావు, కుందు సత్యం పాల్గొన్నారు.

30 మందికి ఫార్మా ఉద్యోగాలు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం హెట్రో ఫార్మా కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. 198 మంది బి.ఫార్మసీ విద్యార్థులు హాజరుకాగా, రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ద్వారా 30 మందిని ఎంపిక చేశారు. వార్షిక వేతనం రూ.2.90 లక్షలు అందజేయనున్నారు. హెచ్‌ఆర్ మేనేజర్ గొర్లె రాజు పర్యవేక్షించగా, కళాశాల యాజమాన్య సభ్యులు పెనుమత్స దుర్గాప్రసాద్‌రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల పట్టాభిషేకం



స్వామివారి పట్టాభిషేక మహోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక కోదండ రామాలయంలో పౌర్ణమి సందర్భంగా సీతారామచంద్రుల కల్యాణం, పట్టాభిషేక మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. భక్తుల సమక్షంలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామిమూర్తులను వేదికపై ఉంచి సంప్రదాయంగా కల్యాణ వేడుకలు నిర్వహించారు. అనంతరం పట్టాభిషేక మహోత్సవం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్యుని నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



శంకరశర్మకు చెక్ అందజేస్తున్న విజయలక్ష్మి

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన మల్లాది విజయలక్ష్మి రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఈ మేరకు గురువారం ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మకు విరాళ చెక్కు అందించారు. కార్యక్రమంలో దాత కుటుంబీకులు, అర్చకులు బి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు సాయం



బాధితులకు దుస్తులు పంపిణీ చేస్తున్న పిన్నింటి సాయికుమార్

లావేరు: వెంకటాపురంలో ఈ నెల 5న సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆరు పూరిళ్లతో పాటు సర్వస్వం కోల్పోయిన బాధితులను వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ గురువారం పరామర్శించారు. తన సొంత నిధులతో చీరలు, పంచెలు, తువ్వాళ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. పక్కా ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంతు ఎల్లంనాయుడు, నాయకుడు వావిళ్ల రామారావు, వలంటీర్లు పుష్పారావు, అనిల్, సురేష్ పాల్గొన్నారు.

పక్కాగా మెనూ అమలు

ఎచ్చెర్ల క్యాంపస్: పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకం మెనూ పక్కాగా అమలు చేయాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. తమ్మినాయుడుపేట, జలిపి నాయుడుపేట ప్రాథమిక పాఠశాలలను గురువారం పరిశీలించారు. నాడు–నేడు వసతులు, విద్యాకానుక కిట్లు పరిశీలించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, పంచాది నరసింహమూర్తి, వావిలపల్లి రామారావు, కారి తాతారావు పాల్గొన్నారు.

‘ఇరుకు’ బెరుకు లేకుండా..!

- శ్రీకాకుళం నగరంలో ఇరుకు రోడ్లకు విముక్తి
- కోట్లాది రూపాయలతో విస్తరణ పనులు
- ఆనందంలో వాహనచోదకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనాలు సైతం ఎక్కువ కావడంతో ఏ రోడ్డు చూసినా రద్దీగానే కనిపిస్తుంటుంది. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని రహదారులు ఇరుకుగా ఉండటం, దశాబ్దాల కింద వేసిన రోడ్లు కావడంతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పేవి కావు. ఎప్పటికప్పుడు రోడ్ల విస్తరణ, మరమ్మతులు చేయాల్సిన గత ప్రభుత్వాలు పట్టించుకోవడం మానేయడంతో తరచూ ప్రమాదాలు సైతం జరిగేవి. ముఖ్యంగా కలెక్టరేట్ రోడ్డు, ఉమెన్స్‌కాలేజ్ రోడ్డు, 80 అడుగుల రోడ్డు ఆరంభంలో ఉన్న మిల్లు జంక్షన్, సూర్యమహల్ కూడలి, పాతబస్టాండ్ వద్ద రోడ్లు ఇరుగ్గా ఉండటంతో ట్రాఫిక్ స్తంభించడం, ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు చోటు చేసుకునేవి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతో నగరంలో రోడ్లు, కాలువల సమస్యలకు ఎట్టకేలకు విముక్తి కలిగింది. కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశారు. కార్పొరేషన్ పరిధిలో మెయిన్ రోడ్ల నుంచి, వీధుల్లో ఉండే చిన్నచిన్న రోడ్లు, అప్రోచ్‌రోడ్లు, పొట్టి శ్రీరాములు మార్కెట్ రోడ్డు, కొత్తపేట రోడ్లు, వైఎస్సార్ కూడలి నుంచి పీఎస్ఎన్ఎం స్కూల్ వరకు నగరంలో ప్రధాన రోడ్లన్నీ మరమ్మతులు చేయించారు. అవసరమైన చోట కొత్త రోడ్లు వేశారు. ఇందుకు సుమారు రూ 8.1 కోట్లు ఖర్చుచేసి రోడ్లన్నీ సుందరంగా తీర్చిదిద్దారు. అరసవల్లి మిల్లు జంక్షన్ వద్ద ఉండే మలుపు తరతరాలుగా ఇబ్బందికరంగా ఉంటే వెడల్పుగా చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేశారు. వర్షం పడితే రోడ్లు నిలిచిపోయే పరిస్థితి నుంచి విముక్తి కల్పించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అటువైపుగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రయాణించి నా వారెవ్వరూ ఆ రోడ్ల దుస్థితిని పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. దీంతో నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అరసవల్లి మిల్లు జంక్షన్ వద్ద విస్తరణ చేసిన రోడ్డు



కలెక్టరేట్ వద్ద రన్‌వేను తలపిస్తున్న రోడ్డు

చాలా కాలం తరువాత..



మిల్లు జంక్షన్ వద్ద మలుపు ప్రమాదకరంగా ఉండేది. ఎన్నోసార్లు ఈ రోడ్డుని అభివృద్ధి చేయాలని కోరాం. అయినా ఎవరూ పట్టించుకోలేదు. మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతో రోడ్డుని వెడల్పు చేశారు. గతంలో నిత్యం ఇక్కడ ప్రమాదాలు జరిగేవి. ఇప్పుడా పరిస్థితి లేకుండా వెడల్పు చేయడంతో ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగిస్తున్నారు.

– వి.బాలాజీ, ఉమెన్స్‌కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం

సుందర నగరమే లక్ష్యం..



శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, కాలువలు, మార్కెట్‌ని అభివృద్ధి చేస్తున్నాం. మంత్రి, కలెక్టర్ సాయంతో కార్పొరేషన్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్రజలకు ఎక్కడ ఇటువంటి ఇబ్బందులున్నా సచివాలయంలో సంప్రదించవచ్చు. అక్కడ పరిష్కారం కాకుంటే నేరుగా తమకు తెలియజేయవచ్చు.

– చల్ల ఓబులేసు, నగరపాలక సంస్థ కమిషనర్, శ్రీకాకుళం

రోగి ఇంటి వద్దకే వైద్యసేవలు



లావేరు: వల్లభరావుపేటలో రోగులను పరీక్షిస్తున్న వైద్యసిబ్బంది



గార: రోగులను తనిఖీ చేస్తున్న డాక్టర్ తిరుమలరావు



జి.సిగడాం: వాహనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

గార: మండలంలోని బందరువానిపేటలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. కళింగపట్నం పీహెచ్‌సీ వైద్యాధికారి బొడ్డేపల్లి తిరుమలరావు రోగులను పరీక్షించి మందులను అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ, 104 సిబ్బంది పాల్గొన్నారు.

జి.సిగడాం: ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ కోరారు. జగన్నాథవలసలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, బాతువ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అనూష, సర్పంచ్ బాణాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: రోగి ఇంటికే వైద్యుడిని పంపించి వైద్యసేవలందించడం అద్భుత కార్యక్రమమని వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు గురాన మానస అన్నారు. వల్లభరావుపేటలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రావాడ పీహెచ్‌సీ వైద్యుడు సుమన్ ఆధ్వర్యంలో పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహంతి సత్యనారాయణ, రావాడ పీహెచ్‌సీ ఈవో మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

శ్రీకాకుళం న్యూకాలనీ/ఎచ్చెర్ల క్యాంపస్/లావేరు/జి.సిగడాం: శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. పార్టీ కార్యాలయాల వద్ద నాయకులు జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, నాయకులు సురేష్‌సింగ్, జామి ప్రసాదరావు, పైడి హరికృష్ణ, వావిలపల్లి చంద్రరావు, సంపతరావు నాగేశ్వరరావు, సువ్వారి సన్యాసిరావు, తమ్మినేని గోవిందరావు, వావిలపల్లి చంద్రరావు, ఇజ్జాడ శ్రీనివాసరావు, వజ్జిపత్తి రఘురాం, పతివాడ పైడినాయుడు పి.వి.రత్నం, రౌతు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా బాలుర హాస్టల్ భవనం



హాస్టల్ భవనాన్ని పరిశీలిస్తున్న వర్సిటీ వీసీ, అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో రూ. 17.45 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ బాయ్స్ హాస్టల్ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు చెప్పారు. వర్సిటీలో గురువారం బిల్డింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా కేంద్ర ప్రజాపనుల విభాగం, కమిటీ సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి హాస్టల్ భవనాన్ని, నిర్మాణ దశలో ఉన్న పరిపాలన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నిర్మాణం పూర్తయిన హాస్టల్ భవనానికి వర్సిటీకి అప్పగించాలన్నారు. రూ. 35 కోట్లతో నిర్మిస్తున్న పరిపాలన భవనాన్ని జూన్‌కల్లా పూర్తిచేయాలని సూచించారు. ఆల్ట్రా మోడ్రన్ కిచన్‌పై రెండస్తులు, మహేంద్ర తనయ హాస్టల్‌పై మరో రెండు అంతస్తుల నిర్మాణం, వర్సిటీ పరిధిలో 160 ఎకరాలకు ప్రహరీ నిర్మించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది బత్తుల రాజ్‌కిరణ్, బిల్డింగ్ కమిటీ సభ్యులు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్‌ఏ రాజేంద్రప్రసాద్, వర్సిటీ ఇంజినీర్ రంజిత్‌కుమార్, సీపీడబ్ల్యూడీ ఈఈ కేసీ నాయక్, పబ్లిక్ హెల్త్ మున్సిపాల్ కార్పొరేషన్ ఈఈ పి.సుగుణాకర్ పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే ధైర్యంగా చెప్పండి



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ ప్రవళ్లిక

శ్రీకాకుళం క్రైమ్ : విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని.. ఎటువంటి వేధింపులకు గురైనా తల్లిదండ్రులకు గానీ, పోలీసులకు గానీ, ఉపాధ్యాయులకు గానీ ధైర్యంగా చెప్పాలని శ్రీకాకుళం ఒకటో పట్టణ ఎస్‌ఐ ప్రవళ్లిక అన్నారు. మహిళల భద్రత – మా బాధ్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్ టచ్ –బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, పోక్సో, దిశా చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం వాంబే కాలనీలో స్ఫూర్తి పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. మహిళల రక్షణ చట్టాలను వివరించారు.

ఘనంగా నాకబలి వసంతోత్సవం



స్వాములను ఊరేగిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండలంలోని సింగుపురంలో హాటకేశ్వరస్వామి కల్యాణాది యాత్రా మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైత్రశుద్ధ పౌర్ణమి నాకబలి వసంతోత్సవాలు (రంగుల పండగ) ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. అనంతరం హాటకేశ్వరస్వామి, నందీశ్వరులను ఊరేగించారు.

పార్టీలకు అతీతంగా పథకాలు

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- పీబీనగర్, చల్లయ్యమ్మ అగ్రహారం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం



చల్లయ్యమ్మఅగ్రహారంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: అవినీతి రహిత పాలన సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం పీబీనగర్ కాలనీ, చల్లయ్యమ్మ అగ్రహారం గ్రామాల్లో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పింఛన్లు, అమ్మఒడి, రైతుభరోసా, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ, ఇళ్ల పట్టాలు, సున్నా వడ్డీ రుణాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా ప్రజలు ఆనందంగా ఉండాలన్న ఉద్దేశంతో నవరత్నాలు పేరుతో అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, మండల ఉపాధ్యక్షుడు గొర్లె సూర్యప్రకాష్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, ఏపీ అర్బన్ ఫైనాన్సు డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు, సోషల్ మీడియా మండల కో కన్వీనర్ మీసాల జగన్, ఉప సర్పంచ్ వడ్డి సూర్యకుమార్ యాదవ్, నాయకులు అలుపున నారాయణరెడ్డి, తేనేల మంగయ్యనాయుడు, పెయ్యల లక్ష్మణరావు, తేనేల సురేష్‌కుమార్, లండ కిరణ్‌కుమార్, జల్లేపల్లి జనార్దన్, తేనేల విద్యాసాగర్, పిన్నింటి సింహాద్రి, ముల్లు చంద్రరావు, నాలి త్రినాథరావు, రవికుమార్, ప్రగడ రమణమూర్తి, ముల్లు మహేష్, పేరూరు కామేశ్వరరావు, లంక రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.



మురపాక కేజీబీవీలో ఫొటో గ్యాలరీను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కేజీబీవీ సందర్శన..

మురపాక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ సందర్శించారు. నాడు నేడు పనుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెనూ చార్టు, కేజీబీవీ బాలికల విజయాల ఫొటో గ్యాలరీను తిలకించారు. జగనన్న గోరుముద్ద పథకం అమలుపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, కేజీబీవీ ప్రిన్సిపాల్ బి.సుధ, పీఆర్ మండల ఏఈ ఎల్.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతుకు సత్కారం

జి.సిగడాం: మొక్కజొన్న పంట సాగులో ఎకరాకు 43 క్వింటాళ్ల దిగుబడి సాధించిన సంతవురిటి గ్రామానికి చెందిన బాలబొమ్మ లోకేష్‌ను నూజివీడు కంపెనీ ప్రతినిధులు గురువారం సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, కంపెనీ అధికారి డి.ఉమామహేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.3.12 కోట్లతో వెంకటాపురం - అదపాక రోడ్డు

లావేరు: అదపాక నుంచి వెంకటాపురం వరకూ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3.12 కోట్ల నిధులు మంజూరయ్యాయని పంచాయతీరాజ్ మండల ఏఈ లింగాల అప్పన్న వెల్లడించారు. లావేరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అమ్మాజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తన పంచాయతీలకు రూ.6.40 కోట్లతో 30 పనులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, ఎంపీడీవో సురేష్‌కుమార్,ఎంపీపీ లుట్ట అమ్మాజమ్మ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, ఏవో సునీత పాల్గొన్నారు.

సైకిల్‌పై శాంతియాత్ర



అరసవల్లి చేరుకున్న విజయగోపాలకృష్ణ

అరసవల్లి: కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా చిందనూర్ పట్టణానికి చెందిన విజయగోపాలకృష్ణ చేపట్టిన శాంతి సైకిల్ యాత్ర గురువారం అరసవల్లి క్షేత్రానికి చేరింది. దేశ శాంతి, జల వనరుల సంరక్షణ లక్ష్యంగా గత ఏడాది మార్చి 11న చిందనూర్‌లో ఈ యాత్ర ప్రారంభించారు. అరసవల్లి, శ్రీకూర్మం క్షేత్రాలను దర్శించు కున్నారు. 13 రాష్ట్రాల మీదుగా 11 నదులను దాటుకుంటూ అరసవల్లి చేరుకున్నానని, పూరీలో యాత్రను ముగిస్తానని ప్రకటించారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం వివరిద్దాం



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గార: ప్రతి ఇంటికి వలంటీరు, గృహ సారధి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తెలియజేసే జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గార ఎంపీపీ గొండు రఘురాం, జేసీఎస్ మండల కన్వీనర్ కొయ్యాన నాగభూషణం పిలుపునిచ్చారు. గురువారం కొయ్యానపేటలో కొయ్యాన నాగభూషణం ఇంటి వద్ద కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. శుక్రవారం నుంచి ఈ నెల 20 వరకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పీస శ్రీహరిరావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ ముంజేటి కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అంధవరపు బాలకృష్ణ, పీస గోపి, మార్పు పృథ్వీరాజ్, యాళ్ల నారాయణమూర్తి, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ‘మా నమ్మకం నువ్వే జగన్’ అన్నది ప్రజల నినాదమని ఆ దిశగానే ప్రజలంతా అడుగులు వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని టౌన్‌హాల్ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్' అనే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, గృహ సారథులు కలిసి తమకు కేటాయించిన ప్రతి యాభై ఇళ్లకు వెళ్లి సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్, సాధు వైకుంఠరావు, టి.కామేశ్వరి, ఆబోతుల రామ్మోహనరావు, కరంచంద్, కనపల తేజ, సీపాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: ప్రజలకు మరింత చేరువై వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండా మరోసారి ఎగుర వేసేందుకు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు సైనికుల్లా పని చేయాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం జి.సిగడాంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏర్నేన ప్రకాశరావు, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, సర్పంచులు పున్నాన అక్కలనాయుడు, మావిడి శ్రీనివాసరావు, బొల్లా జనార్దనరావు, విక్రం కోటిబాబు, ఎంపీటీసీ తిరుమరెడ్డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



గార: పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్



జి.సిగడాం: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆకట్టుకున్న ఆస్థాన దర్బార్

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని కోదండ రామాలయంలో జరుగుతున్న సీతారాముల కల్యాణోత్సవాలలో భాగంగా దేవదాయశాఖ, ఉపనిషన్మందిరం సంయుక్తంగా గురువారం నిర్వహించిన శ్రీరామదర్బార్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. కవిపండితుల కవితా గానాలతో అలరించింది. సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి మూర్తులతో ఏర్పాటు చేసిన దర్బారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో నిష్టల నర్సింహమూర్తి, డాక్టర్ సంపత్‌కుమార్, మంగిపూడి శ్రీనివాసరావు, నిక్కు అప్పన్న, మందుల మోహనరావు, పైడి హరనాథరావు, మండ శ్రీధర్, చేబ్రోలు సుకన్య, పొందూరు సుధాకర్ శర్మ, పసుమర్తి లక్ష్మీ, పి.వి.ఎస్ ప్రసాద్, కామేశ్వరరావు, బాబూరావు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పనుల నిర్వహణ

ఎచ్చెర్ల/లావేరు: ఉపాధి వేతనదారులకు ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహించాలని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు సిబ్బందికి సూచించారు. గురువారం ఎచ్చెర్ల టీటీడీసీ కార్యాలయంలో ఆమదాలవలస, ఎచ్చెర్ల, పొందూరు మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లకు పనుల కల్పన, నిర్వాహణపై వర్క్ షాపు నిర్వహించారు. 2022–23 సంవత్సరంలో సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీడీ లోకేష్, ఎస్‌యూపీ రవి, సీటీఏ రామచంద్ర, ఏపీవోలు, ఈసీఎస్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. రెండు పూటలా పనులు చేస్తేనే రోజుకు రూ.272 వేతనం వస్తుందని పీడీ చిట్టిరాజు అన్నారు. లావేరు చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. ఆయనతో పాటు సూపరింటెండెంట్ ఎం.రవికుమార్, ఏపీఓ ఆర్.సత్యవతి, జేఈ లెనిన్‌బాబు, టీఏ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుడికి పర్సు అందజేత



సతీష్‌కు పర్సు అందజేస్తున్న డీఎం మాధవ్

శ్రీకాకుళం అర్బన్: గార మండలం శ్రీకూర్మానికి చెందిన ఎస్.సతీష్ బుధవారం ఆర్టీసీ బస్సులో శ్రీకాకుళం నుంచి విశాఖ వెళ్లాడు. ప్రయాణ సమయంలో పర్సును బస్సులో జారవిడుచుకున్నాడు. కండక్టర్ కుమారునికి పర్సు దొరకడంతో శ్రీకాకుళం ఆర్టీసీ ఒకటో డిపో మేనేజర్ కె.మాధవ్‌కు అప్పగించారు. అందులో 15 కార్డులు, రూ.1300 నగదు ఉన్నాయి. ఆధార్‌కార్డులో అడ్రస్ ఆధారంగా గురువారం ఉదయం వచ్చిన సతీష్‌కు డీఎం పర్సు అందజేశారు. కార్యక్రమంలో ఒకటో డిపో అసిస్టెంట్ మేనేజర్ వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.